# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక


సంచిక : 348 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 5-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.





## నేడు ప్రయాగ్ రాజ్ కు ప్రధాని

- త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోడీ

న్యూఢిల్లీ, ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు

-మిగతా 2 లో







## కులగణన సర్వేపై సభలో వాడీవేడీ చర్చ

- బిసిలకు పథకాల్లో లబ్ధి చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం

హైదరాబాద్, బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు.

-మిగతా 2 లో




## పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

హైదరాబాద్

పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును

-మిగతా 2 లో





## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం

న్యూఢిల్లీ, ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు

-మిగతా 2 లో



## తిరుమలలో వైభవంగా రథసప్తమి

- స్పతవాహనసేవల్లో అనుగ్రహించిన శ్రీవారు
- శ్రీవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

తిరుమల, తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగాయి. దేవదేవుడిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు రతలి వచ్చారు. వామన సేవల్లో పాల్గొన్నారు. మాడవీధులు గోవింద నామస్మరణతో మారుమోగాయి. రథసప్తమి సందర్భంగా శ్రీనివాసుడు సప్తవాహనాల్లో

-మిగతా 2 లో

## కులగణనకు కేబినేట్ ఆమోదం

- అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ వస్తుందని వెల్లడి
- ఫిరాయింపుదారులకు నోటీసులు రొటీన్ ప్రొసెస్
- కేటినేట్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

హైదరాబాద్, :తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు

-మిగతా 2 లో



## తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు



హైదరాబాద్( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. మూడు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. బెదిరింపు కాల్స్ నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎక్కడా బాంబు లేదని తేల్చారు. ఈ ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి

-మిగతా 2 లో


## గ్రూప్ 1 రిజల్ట్స్ కు లైన్ క్లియర్

- పిటిషన్ లు కొట్టివేసిన సుప్రీంకోర్టు



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు

-మిగతా 2 లో



## వికసిత్ భారత్ తమ దృఢ సంకల్పం

### ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం

- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

న్యూఢిల్లీ,( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై

-మిగతా 2 లో

# కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

(మొదటి తరువాయి)

ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం. జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

## తిరుమలలో వైభవంగా రథసప్తమి

(మొదటి తరువాయి)

భక్తులను అనుగ్రహించారు. సూర్యజయంతి సందర్భంగా సూర్యప్రభ వాహనంతో మొదలై చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై ఒకేరోజు స్వామివారు అనుగ్రహించారు. అందుకే ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు. సూర్యోదయం నుంచి చంద్రోదయం వరకు ఏడు వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు. అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.48 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరింపచేశాడు. ఈ వాహన సేవను తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యప్రభ వాహనంలో ఉండే స్వామిని దర్శించుకుంటే సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు సిద్ధిస్తాయి. సూర్యప్రభ వాహనం తర్వాత ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్న శేషవాహనంపై శ్రీవారి చిద్విలాసాన్ని చూసి తరించారు భక్తులు. చిన్న శేషుడిని నాగలోకానికి రాజుగా భావిస్తారు. వైష్ణవ సంప్రదాయం అనుసరించి భగవంతుడు శేషి..ఈ ప్రపంచం శేషభూతం అని అర్థం. చిన్నశేష వాహనంపై శ్రీవారిని దర్శించుకుంటే కుటుంబ శ్రేయస్సు ఉంటుందని భక్తుల విశ్వాసం రథ సప్తమి ఉత్సవాల్లో భాగంగా సూర్యప్రభ, చిన్న శేష వాహనం తర్వాత గరుడ వాహనంపై దర్శన మిచ్చారు మలయప్ప స్వామివారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గరుడవాహనంపై శ్రీవారిని దర్శించుకున్నారు భక్తులు. జ్ఞానవైరాగ్యానికి రూపం అయిన రెక్కలతో విహరించే గరుడుడిపై కొలువైన మలయప్పస్వామిని దర్శించుకుంటే సకలపాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా నాలుగో వాహనసేవ హనుమంత వాహనం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకూ మలయప్పస్వామి హనుమంతవాహనంపై మాడవీధుల్లో విహరించారు. భక్తులలో అగ్రగణ్యుడు అయిన ఆంజనేయుడు చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధి. హనుమంతవాహనంపై విహరించే మలయప్పస్వామి దర్శనం సకల భయాలను రూపుమాపి, ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది.

## కులగణనకు కేబినేట్ ఆమోదం



(మొదటి తరువాయి)

నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినెట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు. భవిషత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ డెసిషన్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

(మొదటి తరువాయి)

ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి తరువాయి)

పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది. ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది.

## నేడు ప్రయాగ్ రాజ్ కు ప్రధాని

(మొదటి తరువాయి)

ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఢిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144 ఏళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు

### తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

వస్తున్నాయో గుర్తించిన పోలీసులు, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ ఎందుకు చేశాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మూడు రోజులుగా ఫోన్ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఎస్పీఎఫ్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు..

## గ్రూప్ 1 రిజల్ట్స్ కు లైన్ క్లియర్

(మొదటి తరువాయి)


టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఐసెట్ పరీక్షలు జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీఎస్ పీజీఈసెట్ నోటిఫికేషన్ మార్చి 12న విడుదల చేసేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. మార్చి 17నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం అవుతాయి. సోమవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఏ అరుణకుమారి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బీ రవీంద్రారెడ్డి పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు.

## తెలుగు పంచాంగం 5 /2/2025,బుధవారం

**సమయ సమాచారం:**
**సూర్యోదయం:** ఉదయం 6:50
**సూర్యాస్తమయం:** సాయంత్రం 6:09
**తిథి:**
**అష్టమి:** ఫిబ్రవరి 5 ఉదయం 2:31 నుండి ఫిబ్రవరి 6 ఉదయం 12:35 వరకు
**నవమి:** ఫిబ్రవరి 6 ఉదయం 12:35 నుండి ఫిబ్రవరి 6 రాత్రి 10:53 వరకు
**నక్షత్రం:**
**భరణి:** ఫిబ్రవరి 4 రాత్రి 9:49 నుండి ఫిబ్రవరి 5 రాత్రి 8:33 వరకు
**కృత్తిక:** ఫిబ్రవరి 5 రాత్రి 8:33 నుండి ఫిబ్రవరి 6 సాయంత్రం 7:29 వరకు
**శుభ సమయాలు:**
అమృతకాలం: మధ్యాహ్నం 3:59 నుండి సాయంత్రం 5:30 వరకు
**బ్రహ్మ ముహూర్తం:** ఉదయం 5:14 నుండి 6:02 వరకు
**అశుభ సమయాలు:**
**రాహుకాలం:** మధ్యాహ్నం 12:30 నుండి 1:55 వరకు
**యమగండం:** ఉదయం 8:15 నుండి 9:40 వరకు
**గుళిక కాలం:** ఉదయం 11:05 నుండి మధ్యాహ్నం 12:30 వరకు
**దుర్ముహూర్తం:** మధ్యాహ్నం 12:07 నుండి 12:52 వరకు
**వర్జ్యం:** ఉదయం 6:54 నుండి 8:25 వరకు
**పండితుల సూచన:**
అష్టమి తిథి సందర్భంగా దుర్గాదేవిని పూజించడం శ్రేయస్కరం.

# పర్యావరణ సదస్సును జయప్రదం చేయండి

### –ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపు




**హైదరాబాద్,ఫిబ్రవరి 4( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
హైదరాబాదులో ప్రపంచ పర్యావరణ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఏడో తారీఖున ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో న వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సదస్సులో అమెరికా నుంచి ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి, ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య , మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సలహాదారులు చంద్రకుమార్ మరియు రాచకొండ డిసిపి తెలంగాణ యంగ్ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు టి జితేందర్ రావు , కోశాధికారి భారత ప్రభుత్వ ఆహార పంపిణీ సలహాదారులు సభ్యులు రెజ్వాన్ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి , ప్రశాంత్ యాదవ్ , మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు లు నాగభూషణం , హైదరాబాద్ జిల్లా ఆర్డీవో రామకృష్ణ , హెచ్ అండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ హరీష్ , మరియు వివిధ రంగాల పర్యావరణ ప్రేమికులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయబోతున్నారు కావున పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని సంరక్షించుకోవడమే అన్న లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### – టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ అభిప్రాయం



**తలకొండపల్లి, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్ చేశారు. స్కాలర్షిప్పు, మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయడం లేదని, మెనూను అమలు చేయడం లేదని, గురుకులాల సమస్యలను పరిష్కరించడం లేదని, యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం లేదని ఆయన చెప్పారు. యూనివర్సిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకుండా విద్యార్థులపై అదనపు భారం మోపుతున్నారని, కార్పొరేట్ కళాశాలలలో ఫీజుల దోపిడీని అరికట్టడం లేదని లక్ష్మీ నివాస్ అన్నారు. “ఇందుకేనా మనం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారం అందించాము” అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై చర్యలు తీసుకోవడం లేదని, కనీసం విద్యాశాఖకు మంత్రి లేని పరిస్థితి నెలకొందని లక్ష్మీ నివాస్ విమర్శించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అవుతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని టీఎస్-ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు జరుగుతాయని ఆయన హెచ్చరించారు.

# సింగపూర్ చేరుకున్న షాద్నగర్ అధ్యాపకుడు డాక్టర్ రవీందర్ రెడ్డి

### దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రొఫెసర్లు, నిపుణులు



**షాద్ నగర్, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సింగపూర్ లో జరుగుతున్న అంతర్జాతీయ సెమినార్ కు షాద్నగర్ కు చెందిన డాక్టర్ రవీందర్ రెడ్డి మరియు భారతదేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రొఫెసర్లు ఈరోజు సింగపూర్ చేరుకోవడం జరిగింది. సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రతినిధి ప్రొఫెసర్ థాం షాంగై అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ లో కలుసుకోవడం జరిగింది. ఇండియా తరపున అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి క్లైమేట్ మెడిగే షన్ పైన , శ్రీ అరబిందో ఆర్గనైజేషన్ ఇండియా ప్రెసిడెంట్ ఘోష్, నాగాలాండ్ కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ బాలయోగి ఉన్నత విద్యలో సస్టైనబుల్టీ మీద, మహారాష్ట్ర నుంచి డాక్టర్ సకినా ఈటబుల్ కాస్మెటిక్స్ పైన, అలాగే వ్యవసాయ రంగంలోని మార్పుల పైన పేపర్లు ప్రజెంట్ చేయబోతున్నారు. అలాగే సింగపూర్ యూనివర్సిటీ ప్రతినిధి థా%శీ% మాట్లాడుతూ సింగపూర్ విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యలో అవకాశాలు ఉపాధిలో అనే అంశం పైన గ్రూప్ డిస్కషన్ కూడా ఉంటుందని పేర్కొన్నారు.

# నరేంద్రునికి పాలాభిషేకం

### పాల్గొన్న బీజేపీ నాయకులు అందె బాబయ్య, భూషణ్ పటేల్





**షాద్ నగర్, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్ర ప్రభుత్వం దేశ ఆర్థిక రంగాన్ని పెంపొందించేలా బడ్జెట్ ప్రవేశ పెట్టిందని అన్నారు బీజేపీ నాయకులు అందె బాబయ్య. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ముఖ్య కూడలి చౌరస్తాలో బిజెపి షాద్నగర్ టౌన్ అధ్యక్షులు భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం బడ్జెట్లో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కొరకు వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రక్షణ రంగం, పరిశ్రమల ఉత్పత్తి రంగం,దేశ ఆర్థిక రంగాలను పెంపొందించేలా ఉందని తెలిపారు. పేద మధ్యతరగతి వారికి 12 లక్షల వరకు పన్ను లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడడం లేదని అన్నారు. కాంగ్రెస్ లో కూడా పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రహించాలన్నారు ఈ బడ్జెట్ అందరికీ వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు విమర్శలు పక్కకు పెట్టి బడ్జెట్ను స్వాగతించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు అందె బాబయ్య, షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు భూషణ్ పటేల్,వంశీకృష్ణ,జంబుల నరసింహ, మాల్చాలా మురళి,పిట్టల సురేష్, మంగ విజయ్,మంచాల రవి, ఆనంద్, రవి నాయక్,మనీ, శ్రీనాథ్, రామకృష్ణ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామీకి రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**ఆమనగల్లు, ఫిబ్రవరి 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామీ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామీకి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి తీర్థ ప్రసాదాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు కాలే మల్లయ్య, గోరటి నర్సింహా, లండం చంద్రయ్య, లండం కృష్ణయ్య, గోరటి దేవేందర్, గుండమల్ల జగన్, ఎనమళ్ళ రమేష్, కోరే రవి, ఎనమళ్ళ పర్వతాలు, లండం మొగులయ్య, లండం సాలయ్య, లండం నర్సింహా, వడ్డెమోని రవి, మహిళలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆల,కూతురున్ని ఆశీర్వదించిన మాజీ మంత్రి .



**కొత్తకోట, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆల.మంజుల వెంకటేశ్వర్ రెడ్డి దేవరకదిరే మాజీ ఎమ్మెల్యే కూతురు ప్రీతి నిశ్చితార్థం భరత్ తో 4వ గ్రాండ్ కన్వెన్షన్ శంషాబాద్ నందు జరిగింది ఇట్టి శు భకార్యానికి హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి ఆల.వెంకటేశ్వర్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు ఇబ్రహీం, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,విశ్వేశ్వర్ తదితరులు ఉన్నారు.

# యండి మహమ్మద్ కుటుంబానికి చంద్రశేఖర్ రెడ్డి చేయుత



**పెబ్బేరు, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని 10 వ వార్డుకు చెందిన ఎండి మహమ్మద్ మరణించిన విషయం తెలుసుకొని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సహాయం పంపడం జరిగింది,బిఆర్ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి,రాజశేఖర్,మాజీ కౌన్సిలర్ వేణు, సురేష్,అఖిల్, నగదును యండి మహమ్మద్ కుటుంబానికి అందజేశారు.

# ఆమనగల్ మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన బీజేపీ నేతలు



**ఆమనగల్, ఫిబ్రవరి 4**
ఆమనగల్ నూతన మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ ను బీజేపీ నాయకులు శ్రీకాంత్ సింగ్, శ్రీశైలం బైకాని తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్కరించారు. మంగళవారం కమిషనర్‌ను కలిసి, పట్టణాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. కమిషనర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో నూతన విధానాలను ప్రవేశపెట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణ శుభ్రత, రహదారి నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నేతలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# రైతులలో ఆత్మస్థైర్యం నింపేందుకే అధ్యయన కమిటీ పర్యటన



-కె.సి.ఆర్ హయాములో రైతు రాజు,కాంగ్రెస్ హయాములో రైతుల ఆత్మహత్యలు
-రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్
-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**వనపర్తి, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ చైర్మన్.మాజీ మంత్రి ఈరోజు ఇబ్రహీం పట్నం, తదితర ప్రాంతాలలో కమిటీ సభ్యులతో కలసి విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీం పట్నంలో రుణ మాఫీ కాక రైతు భరోసా లేక దిక్కుతోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటాం అని మనోధైర్యం నింపారు.
అనంతరం జరిగిన సమావేశములో మాట్లాడుతూ దగాపడ్డ రైతుల సమస్యల చూసి చలించిన కె.సి.ఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టి రాష్ట్రాన్ని సాదించినారని అన్నారు.9సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణ మాఫీ రైతు భరోసా రైతు భీమా వంటి వినూత్న పథకాలు సృష్టించి నిముషం పాటు కూడా కరెంట్ కోత లేకుండా చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారని కొనియాడారు. వలసలు వెళ్లిన రైతులు తిరిగివచ్చి పాడిపంటలతో కుటుంబాలు విలసిల్లెల కె.సి.ఆర్ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ పేరిట 2లక్షల రుణ మాఫీ,రైతు భరోసా 15000,ధాన్యం పై 500బోనస్,కౌలు, రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని రైతులను మోసం చేసిందని దుయ్యబట్టారు. రైతు సంక్షేమ పథకాలు యెగ్గొట్టడంతో రైతులు రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలములో 418మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం విచారకరమని అన్నారు. తమ పర్యటనలో రైతు కుటుంబాల బాధలు చూసి చలించిపోయినామని అన్నారు .చిన్నారులు కన్న తల్లి కన్నీటి చుక్కలు తుడువడం చూస్తుంటే కడుపు తరుకు పోతుందని విచారం వ్యక్తం చేశారు. రైతులలో ఆత్మస్థైర్యం నింపి మీ తరుపున బి.ఆర్.ఎస్ పార్టీ పోరాడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన రైతు హామీలు అమలు చేసేవరకు పోరాడతామని కాబట్టి ఆత్మహత్యలు చేసుకోవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వందరోజులో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు భీమా,ఉపాధి,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని 14 నెలలు గడిచినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాడని ఖండించారు.

# 24వ వార్డులో సమస్యలను పరిష్కరించండి..

–బిజెపి వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్



**వనపర్తి , ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పట్టణంలోని 24 వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని బిజెపి వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తిరుమలేష్ అన్నారు.ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు ను కలిసి పలు సమస్యలను విన్నవించారు.పారిశుద్ధ్యం విద్యుత్ దీపాలు,తాగునీటి సరఫరాలో సమస్యలు నెలకొన్నాయని పాడైన సిసి రోడ్ల స్థానంలో కొత్తగా నిర్మించాలని, అదేవిధంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజ్ నవీన్, అరవింద్ నాయుడు,ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు రవి, పట్టణ ఉపాధ్యక్షులు రాఘవేందర్ సాగర్, బూత్ అధ్యక్షులు నీలేష్, చర్లపల్లి తేజ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే వారికి బిజెపి పార్టీలో గుర్తింపు..

బిజెపి మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా



**వనపర్తి, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పని చేసే వారికి ఎల్లప్పుడూ బిజెపి పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని బిజెపి మహిళా మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా అన్నారు.
పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన డి.నారాయణ ను వనపర్తి లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ముందుండి పనిచేశారన్నారు.

# నవజాత శిశువుల మరణాలు అరికట్టాలి

–జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, ఫిబ్రవరి 4(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి జిల్లాలో నవజాత శిశువుల మరణాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ సురభి ఆదేశించారు. నవజాత శిశువుల మరణాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మంగళవారం వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
అదేవిధంగా, 2024 లో జిల్లాలో నవజాత శిశు మరణాలు సంభవించిన నాలుగు కేసులపై సంబంధిత పీహెచ్సీ వైద్యులు, బాధితులతో వెబ్ ఎక్స్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరణాల గల కారణాలను వైద్యులు తెలపగా, బాధితులతో కూడా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నాలుగు కేసుల్లోనూ ప్రధానంగా శ్వాస సంబంధిత, నెలలు నిండకముందే జన్మించడం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలుపగా, దానికి పరిష్కారానికి కావాల్సిన వెంటిలేటర్స్ సహా ఇతర సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు ప్రారంభించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువుల మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో డెలివరీలు చేయడంతోపాటు ఆ తర్వాత శిశువు పరిస్థితులపై కొద్దిరోజులు ఫాలోఅప్ కూడా చేయాలన్నారు. శిశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. ముఖ్యముగా చిన్నపిల్లలలో పుట్టగానే శ్వాస ఆడక పోవడం, శరీరం ఉష్ణోగ్రతల సక్రమంగా ఉండకపోవడము, పోషకాహారం లోపం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటీవల మరణించిన నవజాత శిశువులకు సంబంధించిన నాలుగు కేసుల బాధితులతో మాట్లాడుతూ శిశువు అత్యవసర స్థితిలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు వారికి సరైన విధంగా ఆస్పత్రి సిబ్బంది స్పందించారా లేదా అని అడిగారు. శిశువుకు అతి అవసర పరిస్థితి ఏర్పడి ఆసుపత్రికి వెళ్ళిన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ఉంటే సరిగానే స్పందించారా? అనే విషయాలను బాధితులతో మాట్లాడి తెలుసుకున్నారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలి జిల్లాలో బాల్యవివాహాలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాల్యవివాహాలు సంఘటనలు దృష్టికి వస్తే వెంటనే బాధ్యులపై( తల్లితండ్రులు, వివాహాన్ని జరిపించిన వారు) వెంటనే కేసులు నమోదు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని బాలల సంరక్షణ విభాగానికి ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం వెనకాడ వద్దని, తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏడాది కాలంలో బాల్య వివాహాలకు సంబంధించిన సంఘటనల జాబితా తీసుకుని చర్యలను ప్రారంభించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, జిటిఏ సుపరిండెంట్ రంగారావు, గైనకాలజీ విభాగ నిపుణులు కిరణ్మయి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డి సి పి ఓ రాంబాబు, వైద్యధికారులు సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామింగ్ అధికారులు, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్ కి సన్మానం



**ఆమనగల్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్**
12వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొంది ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్‌కు ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ బూత్ తరుపున నిర్వహించబడింది. ఈ సందర్భంగా, 12వ వార్డు కౌన్సిలర్‌గా తన పదవిని పూర్తి చేసిన సందర్భంగా, కౌన్సిలర్ ఝాన్సీ శేఖర్ మాట్లాడుతూ, తన వార్డు ప్రజలకు, కులస్తులకు, బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులకు పాదాభివందనం తెలిపారు. ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరించిన అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో, కరీంనగర్ రవి రాథోడ్, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస చారి, కో-ఆప్షన్ మెంబెర్స్ శ్రీధర్, పాషా భాయ్, బీజేపీ సీనియర్ నాయకులు నాగిళ్ల బుచ్చయ్య, G .ఆనంద్, దూసకంటి యాదయ్య, శ్రీధర్, రమేష్, నాగిళ్ల శీను, వెంకటేష్, నగిళ్ళ సందీప్, నరేష్, సురేష్, మహేష్, అంతయ్య, అంజయ్య, ముజాయుద్దీన్ మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ద

# నరేంద్రమోదీకి పాలాభిషేకం

**చౌదర్ గూడ, ఫిబ్రవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించే మహనీయులు నరేంద్రమోదీ నేతృత్వంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు చౌదర్ గూడ మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు ఎదిర రాజు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పాలాభిషేకం మరియు నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞత కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. “ఈ బడ్జెట్ పేదల బడ్జెట్, రైతుల బడ్జెట్. ఇది భారతదేశ బంగారు భవిష్యత్తుకు మార్గం వేసేందుకు ప్రవేశపెట్టిన బడ్జెట్” అని వారు పేర్కొన్నారు. ఈ బడ్జెట్ అన్ని



రంగాలను మరియు అన్ని వర్గాలను అభివృద్ధి పరిచే బడ్జెట్ అని అభివర్ణించారు. అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రోజు మండల కేంద్రంలో పాలాభిషేకం మరియు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మచ్చ సుధాకర్ రావు రాష్ట్ర కన్వీనర్ బీజేపీ చేనేత విభాగం, కనెరి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ మండల అధ్యక్షులు బోయ కూర్మయ్య, మైసగాళ్ల రాజు ఎస్సి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు, అనిల్, గొల్ల రాజు, నల్ల ప్రభు, శ్రవణ్, గొల్ల మల్లేష్, రవీందర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, చాకలి రవి, చాకలి రామ్ లక్ష్మణ్, పీర్జాపూర్ రాము, గాలిగూడెం భీమయ్య, బోయపల్లి శ్రీను, చిలుకల లక్ష్మణ్, వీరన్నపేట్ నర్సింలు, రావిర్యాల యాదగిరి, తుమ్మలపల్లి శ్రీకాంత్, కుమ్మరి లింగం, పద్మారం రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో 1.55 కోట్ల మంది కార్మికుల తొలగింపు

**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్ ప్రెస్**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న వారిలో 2022-24 మధ్యకాలంలో 1.55 కోట్ల మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి కమలేశ్ పాసవాన్ లోక్‌సభలో ఈ విషయాన్ని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో మొత్తంగా 1,55,04,419 మంది కార్మికుల పేర్లను తొలగించామన్నారు. నకిలీ, తప్పుడు జాబ్ కార్డులు, గ్రామాల నుంచి కార్మికుల కుటుంబాలు తరలిపోవడం లేదా సంబంధిత గ్రామాలను పట్టణాలుగా వర్గీకరించడం తదితర అంశాలు ఇందుకు కారణంగా చెప్పారు

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి ఎవరూ వెళ్లలేదు

**- గుర్రం కేశవులు**



**ఆమనగల్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రయన్పల్లి లో అర్హులైన పేదవారికి ఇళ్ల పంపిణీ చేస్తాం అని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు తెలిపారు. అలాగే, నిన్న జరిగిన బీఆర్ఎస్ మీటింగ్లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్‌లోకి వెళ్లారని దుష్ప్రచారం చేశారని, కానీ కాంగ్రెస్ నాయకులు ఎవరూ వెళ్లలేదని, వారు తమ వెంటే ఉన్నారని తెలిపారు. బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి బాలకోటి గోపి చేరారని వివరించారు. తండాలో నీటి సమస్యను త్వరలో పరిష్కరించేందుకు ఎమ్మెల్యేతో మాట్లాడుతున్నామని, ప్రజలతో చర్చించి త్వరలో నీటి సమస్యను పరిష్కరిస్తామని గుర్రం కేశవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు మానేయ, చంద్రన్న పెళ్లి తండా అధ్యక్షుడు రాజయ్య నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, శ్రీను నాయక్, మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణనలో రాజకీయ కుట్ర

**- బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్**




**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బీసీ కులగణనలో రాజకీయ కుట్ర దాగి ఉందని బిజెపి బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవి గౌడ్ ఆరోపించారు. బీసీ కులగణన సర్వే బీసీల కోసం చేసిన సర్వే కాకుండా, ఇతర ముస్లిం మైనార్టీలను, ఇతర మతస్తులను బీసీలుగా చిత్రీకరించే సర్వేగా రూపొందించబడిందని కల్వకుర్తి బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ఆరోపించారు. బీసీల జనాభాను తక్కువగా చూపించడం వెనుక రాజకీయ కుట్ర ఉందని, కులగణన సర్వే పారదర్శకంగా చేయలేదని, కేవలం మొక్కుబడిగా మాత్రమే చేసినట్లు ఆయన గుర్తుచేశారు. 'బీసీ లో ఉన్న యువకులు, మేధావులు, ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఉంది. బీజెపి బీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని పాలకూర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, బిజెపి నాయకులు సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, మహేష్ మరియు సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో దారుణ హత్య !

**- మృతుడు వెంకటేష్‌గా గుర్తింపు**





**దేవరకొండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

దేవరకొండ పట్టణ శివారులోని తాటికోల్ రోడ్, భాగ్యనగర్ సమీపంలో ఓ వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టగా, మృతుడిని ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ గా కుటుంబ సభ్యులు గుర్తించారు. వెంకటేష్ ధైర్యవంతుడు, ఏ కారణంగానూ చనిపోదని ఆయన బంధువులు చెబుతున్నారు. అయితే, మృతదేహం పరిస్థితిని పరిశీలించిన కుటుంబసభ్యులు ఇది హత్యగా అనుమానిస్తున్నారు. హత్య చేసి ఉరి వేసుకున్నట్లు చిత్రీకరించారని వారు ఆరోపిస్తున్నారు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చారకొండలో బైపాస్ రోడ్డులో పోలీసు భద్రత నడుమ ఇళ్ల కూల్చివేత



**చారకొండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

చారకొండ మండల కేంద్రంలో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి వెడల్పు నిర్మాణంలో భాగంగా, చారకొండ నుండి మర్రిపల్లి వరకు బైపాస్ రోడ్డుకు మంగళవారం పోలీసులు బందోబస్తు మధ్య జెసిబి సహాయంతో ఇళ్ల కూల్చివేత కార్యక్రమం జరిగింది. గ్రామస్తులు ఈ కూల్చివేతకు అడ్డంగా నిలవగా, వారిని పోలీసులు లాక్కొని వ్యాన్లో ఎక్కించారు. బైపాస్ రోడ్డుకు చారకొండ నుండి మర్రిపల్లి వరకు రహదారి వెడల్పులో 29 ఇండ్లు కోల్పోతున్నందున, బాధితులు జెసిబి వాహనాలకు అడ్డుపడుతున్నారు. ఈ సందర్భంలో, పోలీసులు వారిని అరెస్టు చేసి వాహనంలోకి తరలించారు. ఈ కార్యక్రమంలో చారకొండ తాసిల్దార్ సునీత, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ కూల్చివేతలను పర్యవేక్షిస్తున్నారు.

# వెల్దండలో శ్రీ చెన్నకేశవ స్వామి ధ్వజ స్థంభం ప్రతిష్ఠ కార్యక్రమం

**వెల్దండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో శ్రీ చెన్నకేశవ స్వామి ధ్వజ స్థంభం ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. శ్రీ చెన్నకేశవ స్వామి భక్తులు ఆనంద ఉత్సవాల మధ్య ధ్వజ స్థంభాన్ని ప్రతిష్ఠించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ వార్డు మెంబర్ ప్రసాద్ మరియు శ్రీ చెన్నకేశవ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# గ్రూప్-డి రైల్వే ఉద్యోగాలపై టి-సాట్ ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కేంద్ర ప్రభుత్వం ఆర్.ఆర్.బి ఆధ్వర్యంలో నిర్వహించబోయే గ్రూప్-డి ఉద్యోగాలపై టి-సాట్ ప్రత్యేక డిజిటల్ పాఠ్యాంశాలు మంగళవారం నుండి ప్రసారం ప్రారంభం అయ్యింది అని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్.ఆర్.బి) గ్రూప్-డి ఎగ్జామినేషన్స్‌లో భాగంగా టెక్నికల్ పోస్టుల భర్తీ కోసం జనవరి నెలలో సుమారు 32,438 ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, ఆ ఉద్యోగాలకు సంబంధించి మార్చి నెలలో ఆర్.ఆర్.బి పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా సుమారు 32,438 ఉద్యోగాల భర్తీలో భాగంగా సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌లో 3,992 ఉద్యోగాల నియామకం జరగనున్నదని, తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన నిరుద్యోగ యువత కోసం టి-సాట్ ప్రసారం చేసే డిజిటల్ కంటెంట్ ఎంతో ఉపయోగపడుతుందని వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పరీక్ష నిర్వహించే కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫీషియెన్సీ టెస్ట్ విభాగాలకు హాజరయ్యే అభ్యర్థులకు ఈ పాఠ్యాంశాలు ఉపయోగపడతాయని



గుర్తుచేశారు. జనరల్ సైన్స్, మ్యాథ్స్, జనరల్ ఇంటిలిజెన్స్ అండ్ రీజనింగ్, అవేర్‌నెస్ అండ్ కరెంట్ అఫైర్స్ సబ్జెక్టులపై సుమారు 200 ఎపిసోడ్స్ ప్రసారం చేస్తున్నామని తెలిపారు. టి-సాట్ నిపుణ ఛానల్‌లో సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు, విద్య ఛానల్‌లో ఉదయం 6 నుండి 8 గంటల వరకు అరగంట చొప్పున నాలుగు ఎపిసోడ్స్ ప్రసారం అవుతాయని సీఈవో వేణుగోపాల్ రెడ్డి వివరించారు. అనుభవం కలిగిన ఫ్యాకల్టీ బోధించిన నాణ్యమైన కంటెంట్‌ను తెలుగు రాష్ట్రాల్లో పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బి.ఆర్.కె.ఆర్ కార్యాలయంలో వ్యవసాయం మరియు రైతు సంక్షేమ కమిషన్ సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**


హైదరాబాద్ పట్టణ కేంద్రంలోని బి.ఆర్.కె.ఆర్ కార్యాలయంలో ఈరోజు వ్యవసాయం మరియు రైతు సంక్షేమ కమిషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎఫ్పీవోల బలోపేతానికి నాబార్డ్ వారి సహకారం, ఉద్యాన వ్యవసాయ సీడ్ కార్పొరేషన్ సంస్థలకు సహాయం వంటి విషయాలపై చర్చించారు. కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి, భవాని రెడ్డి, రాం రెడ్డి, గోపాల్ రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, రాములు నాయక్, విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, నాబార్డ్ సీజీఎం ఉదయ్ కుమార్, ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాసిన్ భాషా ఐఏఎస్, వ్యవసాయ విత్తన అభివృద్ధి శాఖ మరియు ఉద్యాన శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయ విత్తనాలు, వాటి నాణ్యత మరియు సరఫరా, అలాగే రైతులకు అందించాల్సిన సహాయం



మరియు సేవలను బలోపేతం చేయడం వంటి విషయాలపై చర్చించారు.

# చైనా దురాక్రమణలో భారత్ భూభాగాలు

-రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,** (నీలగిరి ఎక్స్ ప్రెస్) సరిహద్దులో చైనా దురాక్రమణ అంటూ..లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. భారత్-చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్-చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారంటూ రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహన పెంచుకోవాలని అంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ గాంధీ.. భారత్ భూభాగాలు, మేకిన్ ఇండియా గురించి ప్రస్తావించారు. 'చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారు. దీనిపై ఆర్మీ చీఫ్ వాస్తవం మాట్లాడారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయని ఆయన అన్నారు' అని రాహుల్ అన్నారు. అదే విధంగా తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీచేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

# వెల్దండలో కొట్టే గారి శేఖర్ మాతృమూర్తి సాయమ్మ అనారోగ్యంతో మృతి

-పరామర్శించిన వెంకటయ్య గౌడ్



వెల్దండ, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొట్టే గారి శేఖర్ మాతృమూర్తి సాయమ్మ ఈ రోజు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్ కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, జంగిలి ఆనంద్, కిష్టాలు, సిమ్ముల తిరుపతి రెడ్డి, మట్ట భరత్, మట్ట మల్లేష్, శివశనగండ్ల శీను, జంగిలి శీను, ఆలూరు డేవిడ్, దాసరి లింగం, గోరేటి భరత్, గోరేటి కృపానందం, ఆలూరి ప్రవీణ్, జంగిలి దేవదాస్, జంగిలి కొండల్, బాలరాజు, జంగిలి రామస్వామి, కూన కృష్ణయ్య, రేవెల్లి రాజు, దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళా మృతుల సంఖ్యను దాస్తున్నారు

-లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ విమర్శలు
-దాయాల్సిన అవసరం లేదన్న ఎంపి హేమమాలిని



న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్ ప్రెస్) అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఇటీవల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి సంఖ్యను ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం దాచిపెడుతోందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం పార్లమెంటులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రభుత్వం నిరంతరం బడ్జెట్ గణాంకాలు ఇస్తూనే ఉంది. అదేవిధంగా.. మహాకుంభమేళా లో మరణించిన వారి గణాంకాలు సైతం ఇవ్వాలి. అక్కడి ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. కుంభమేళా నిర్వహణ బాధ్యతలు ఆర్మీకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. మృతుల సంఖ్య, క్షతగాత్రులకు అందించిన వైద్యం, మందులు, ఆహారం, రవాణా వంటి అన్ని వివరాలను పార్లమెంటులో సమర్పించాలి. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నిజాన్ని దాచిన వారిని శిక్షించాలని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. నేరం లేకుంటే ఆ గణాంకాలను ఎందుకు దాచారని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఆరోపణలపై మంగళవారం భాజపా ఎంపీ హేమమాలిని స్పందించారు. ఆ ఘటనను పెద్దదిగా చేసి చూపుతున్నారని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఆరోపణలను తోసిపుచ్చారు.'అసత్యాలు మాట్లాడటమే అఖిలేశ్ యాదవ్ పని. మేం కూడా కుంభమేళాను సందర్శించాం. కుంభమేళాకు ఎంతోమంది వస్తున్నారు. అంతమంది వస్తున్నప్పుడు నిర్వహణ కష్టమైనప్పటికీ.. యూపీ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చాలా బాగా నిర్వహిస్తోందని అన్నారు.

# ప్రపంచానికి సవాల్‌గ క్యాన్సర్ మరణాలు

వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



**అమరావతి** (నీలగిరి ఎక్స్ ప్రెస్) ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ వ్యాప్తి పెను సవాల్ గా మారిందని ఎపి వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఇప్పటి వరకు 17.5 శాతం కాన్సర్ కారణంగా మరణిస్తున్నారని తెలిపారు. 9 శాతం మరణాలు క్యాన్సర్ వాళ్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయి. ప్రజలకు సరైన అవగాహన లోపం, సరైనా టైంలో చికిత్స లేకపోవడంతో మరణాలు కొనసాగుతున్నాయి.. క్యాన్సర్ రోగానికి చికిత్స పోందితే నయం అవుతాయి.. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ బాధితులను అదుకోవడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇక, ఆంధప్రదేశ్ రాష్ట్రంలో క్యాన్సర్ బాధితులను గుర్తించే పక్రియ చేస్తున్నామని మంత్రి సత్య కుమార్ అన్నారు. సినీ నటులు కాన్సర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాం.. ప్రజలు కూడా క్యాన్సర్ పరీక్షలను భయపడకుండా చేయించుకోవాలి.. అప్పుడు, ఈ క్యాన్సర్ అనే భూతాన్ని మన రాష్ట్రం నుంచి తరమి కొడతామని తెలిపారు. అలాగే, కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బ్జడెట్ పై అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభించింది అని చెప్పారు. ఈ బ్జడెట్ లో ప్రధాని మోడీ పేద, మధ్య తరగతి, రైతులకు న్యాయం జరిగేలా చూశారని మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.

# కడ్తాల్ లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ నాయకుల వినతి



కడ్తాల్, ఫిబ్రవరి 4 (నీలగిరి ఎక్స్ ప్రెస్) కడ్తాల్ మండల కేంద్రంలో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, యువజన కాంగ్రెస్ నాయకులు కందుకూరు లోని విద్యుత్ డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయంలో, రాజేంద్రనగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి కడ్తాల్ మండల కేంద్రం నుండి వచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కడ్తాల్ పట్టణ కేంద్రంలో ఎండాకాలం సమయంలో లో వోల్టేజ్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బి ఎస్ ఎన్ ఎల్ కాలనీ, శివాలయం కాలనీ, ఎస్సీ కాలనీ మరియు వివిధ బీసీ కాలనీలలో లో వోల్టేజ్ సమస్య అధికంగా ఉందని విన్నవించారు. అలాగే, కడ్తాల్ మండల కేంద్రంలో పలు ట్రాన్స్ఫర్మర్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా కంచెలు ఏర్పాటు చేయాలని, ఐరన్ స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జీరో బిల్లు వినియోగదారులకు నెల నెల బిల్లులు ఇవ్వాలని కోరారు. సుపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, వినతిపత్రం పట్ల స్పందిస్తూ విద్యుత్ సమస్యలను పరిగణలోకి తీసుకొని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి క్యామ్ రాజేష్, మండల యూత్ అధ్యక్షులు బోసు రవి, టౌన్ అధ్యక్షులు బాల కిరణ్, ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్, డివిజన్ ఇంజనీర్ గోపాలకృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్నేహితులం

కడ్తల్, ఫిబ్రవరి 4( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :



గౌర నరేశ్

నా స్నేహితులు లేనిదే నేను లేను
నన్ను తమ ఎదలో దాచుకున్నారు
నా స్నేహితులు లేనిదే నేను లేను
నాకు ఎంతటి కష్టాలు ఎదురైనా...!?
ముందుగా ఆదుకునేది నా స్నేహితులే

నన్ను నాన్న తరువాత నాన్నలా
చూసుకునేది నాప్రియ మిత్రులు
ఎందరిని మర్చిపోయినా...!?
నా స్నేహితులను మర్చిపోలేను
కులమతాలను వీడి జీవిస్తున్నామ్

ప్రాణానికి ప్రాణమైన నా స్నేహం కోసం
ఏమైనా ఇస్తాను ఏమైనా చేస్తాను
ఆపదలో అందరికి మేం ఆదర్శం
నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం
ఇలాంటి స్నేహితులు నా.... అదృష్టం

ఎన్ని జన్మలకైనా ఇలాంటి స్నేహబంధం
మా స్నేహితుల పూర్వజన్మ సుకృతం
ఈ మధ్యనే కొన్ని గోముఖ వ్యాఘ్రాలు
మానవజాతి పెంపుడు కుక్కలు-నక్కలు
విద్యా మందిరములో విడదీస్తున్నాయ్

గౌర నరేశ్
10వ తరగతి ఎం.పీ.ఎచ్.ఎస్ చరికొండ , కడ్తల్ మండలం.

# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

-వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్
-మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు



వాషింగ్టన్, (నీలగిరి ఎక్స్ ప్రెస్) అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.